దర్శకులకు రష్మిక సారీ.. ఎందుకంటే..?


8 లో..

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110

# కబురు

KABURU TELUGU DAILY


ఇదండీ..కబురు..





సంపుటి : 23 సంచిక : 29 | సోమవారం జనవరి 13 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5


# నాకెలాంటి భేషజాలు లేవు..

## ఎవరి సలహాలనైనా స్వీకరిస్తా: సీఎం రేవంత్‌రెడ్డి

కబురు,హైదరాబాద్ జనవరి 12:

**మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు అనుభవం రాష్ట్రానికి చాలా అవసరమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తనకు ఎలాంటి భేషజాలు లేవని.. ఎవరి సలహాలనైనా స్వీకరిస్తానని చెప్పారు. విద్యాసాగర్‌రావు ఆత్మకథ 'ఉనిక' పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం సీఎం మాట్లాడారు.**



"విపక్ష నేతలు అయినా.. అవసరం ఉన్నచోట వారి అనుభవాన్ని వినియోగించుకుంటాం. తెలంగాణ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని కృషి చేస్తున్నాం. మెట్రో, రీజనల్ రింగ్‌రోడ్డు విషయంలో కేంద్రం సహకరించాలని ప్రధాని మోదీని కోరాను. కేంద్రం సహకరిస్తేనే.. రాష్ట్రాల అభివృద్ధి పరిపూర్ణమవుతుంది. హైదరాబాద్ మెట్రోకు అనుమతులు తెచ్చుకోవాల్సిన అవసరముంది. ఒకప్పుడు రెండోస్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో.. నేడు 9వ స్థానానికి పడిపోయింది. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కొన్ని రాష్ట్రాల్లో అన్ని పార్టీలు కలిసి పోరాడుతున్నాయి. మనం పోటీ పడాల్సింది అమరావతితో కాదు.. ప్రపంచస్థాయి నగరాలతో" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

### 40 ఏళ్లు ఆయనతో పనిచేశా.. ఏనాడూ మనస్పర్థలు రాలేదు: దత్తాత్రేయ

విద్యాసాగర్‌రావుతో 40 ఏళ్లు కలిసి పనిచేశానని.. ఆయనతో ఏనాడూ మనస్పర్థలు రాలేదని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. నేతల మధ్య భిన్నాభిప్రాయాలు ఉండొచ్చని.. మనస్పర్థలు మాత్రం ఉండకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఏబీవీపీ, భాజపా ఎదుగుదలకు విద్యాసాగర్‌రావు ఎంతో కృషి చేశారన్నారు. గోదావరి జలాలను మళ్లిస్తే తప్ప తెలంగాణ బతుకు లేదని ఎన్నో ఏళ్ల క్రితమే విద్యాసాగర్‌రావు చెప్పారని గుర్తుచేశారు. రాయలసీమకూ 100 టీఎంసీలు తరలించాలని ఆయన ఆకాంక్షించారన్నారు.

### యువత శ్రమశక్తిని బయటకు తీయడమే సవాల్: విద్యాసాగర్‌రావు

నేతలు ఎవరు ఏ పార్టీలో ఉన్నా జాతీయ భావన ఉంటుందని మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు అన్నారు. ఎన్ని అవమానాలు ఎదుర్కొన్నా.. భారతీయతను వదులుకోకూడదని అంబేద్కర్ బౌద్ధమతంలో చేరారని చెప్పారు. తన ఆత్మకథ 'ఉనిక' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో విద్యాసాగర్‌రావు మాట్లాడారు. శ్రీపాదరావు ఎల్లంపల్లి ప్రాజెక్టు కోసం ఎంతో కృషిచేశారని.. అందుకే ఆ ప్రాజెక్టుకు ఆయన పేరు పెట్టాలని భాజపా తీర్మానం చేసిందన్నారు. రథయాత్ర సమయంలో అశ్వమేధ యాగం చేస్తున్నారని ఆడ్వాణీని ఎన్టీఆర్ మెచ్చుకున్నారని చెప్పారు. ఎన్టీఆర్ తన సినిమాల్లో బీసీ వాదాన్ని సమర్థంగా తెరకెక్కించారన్నారు.

ఇంకా దేశంలో ఐదో వంతు పేదరికం ఉందని.. దానికి పరిష్కారం చూపాలన్నారు. యువతలోని శ్రమశక్తిని బయటకు తీయడమే ఇప్పటి నేతలకు అసలైన సవాల్ అని చెప్పారు. వారిని ప్రోత్సహించకపోతే గంజాయి వంటి దురలవాట్లకు లోనవుతారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 'హైడ్రా' ఆలోచన అభినందనీయమని కొనియాడారు. గిరిజన ప్రాంతాల్లో రూ.వేల కోట్ల విలువైన సంపద ఉందని.. దాన్ని వెలికితీసి వారి అభివృద్ధికి వినియోగించాలని కోరారు. హైడ్రా తరహాలో గిరిజన భూ సమస్యల పరిష్కారానికి ఓ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు.



# హైదరాబాద్‌లో స్థలం ఉండి ఇల్లు లేని వారికి తొలి ప్రాధాన్యత:

## - మంత్రి పొన్నం ప్రభాకర్

కబురు,హైదరాబాద్ జనవరి 12:

రేషన్ కార్డుల జారీకి సంబంధించిన ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలోని అన్ని జిల్లాలోని అధికారులతో సమావేశమైనట్లు చెప్పారు. ఈ నెల 16 నుంచి 20 వరకు క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల పరిశీలన జరుగుతుందన్నారు. 21 నుంచి అర్హులైన వారి డేటా ఎంట్రీ చేస్తామని తెలిపారు. 26 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీ ఉంటుందని వివరించారు. రేషన్ కార్డులకు గతంలో ఉన్న నిబంధనలే వర్తిస్తాయన్నారు. తమ ప్రభుత్వం కొత్త నిబంధనలు పెట్టడం లేదని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు.

"హైదరాబాద్‌లో స్థలం ఉండి ఇల్లు లేని వారికి తొలి ప్రాధాన్యత ఉంటుంది. ఇల్లు లేని వారందరికీ మంజూరు చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. జిల్లాల నుంచి వలస వచ్చిన వారికి కూడా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. వీటి పంపిణీలోనూ ఆదర్శంగా నిలుస్తాం. రాజకీయాలకు అతీతంగా పేదలందరికీ న్యాయం చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తింపజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అసంపూర్తిగా ఉన్న రెండు పడక గదుల ఇళ్లను పూర్తి చేస్తాం. ఈ విషయంపై గుత్తేదారులతో మాట్లాడతాం. పూర్తయిన ఇళ్లను లాటరీ వేసి లబ్ధిదారులను ఎంపిక చేస్తాం" అని పొన్నం ప్రభాకర్ తెలిపారు.



# సంక్రాంతికి చలో..

## హైదరాబాద్-విజయవాడ హైవేపై భారీ రద్దీ


### సంక్రాంతి పండగ నేపథ్యంలో హైదరాబాద్

కబురు,హైదరాబాద్ జనవరి 12:

సంక్రాంతి పండగ నేపథ్యంలో హైదరాబాద్ నగరవాసులు సొంతూళ్ల బాట పట్టారు. దీంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ కొనసాగుతోంది. చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ఇక్కడ అరకిలోమీటరు మేర ట్రాఫిక్ నిలిచింది. ఏపీ వైపు వెళ్లే వాహనాలను 12 గేట్ల ద్వారా టోల్ సిబ్బంది పంపిస్తున్నారు.

02

# రైతుభరోసా మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం



కబురు,హైదరాబాద్ జనవరి 12:

రైతుభరోసా మార్గదర్శకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నెల 26 నుంచి ఎకరాకు రూ.12 వేలు రైతు భరోసా పెట్టుబడి సాయం పంపిణీ చేయనున్నారు. భూభారతిలో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూములకే ఈ సాయం దక్కనుంది. భూవిస్తీర్ణం ఆధారంగా పట్టాదారులకు దీన్ని అందించనున్నారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాదారులకు కూడా సాయం అందజేస్తారు. సాగుయోగ్యం కాని భూములను రైతుభరోసా నుంచి తొలగించనున్నారు. ఫిర్యాదుల పరిష్కారం బాధ్యత కలెక్టర్లకు అప్పగించారు. రైతుభరోసా ఉత్తర్వులను ప్రభుత్వం తెలుగులో జారీ చేసింది.



# నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం కన్నుమూత

కబురు,హైదరాబాద్ జనవరి 12:

నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం అనారోగ్యంతో కన్నుమూశారు.

2 లో



# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు.. నలుగురు మావోయిస్టులు మృతి

కబురు,చర్ల: జనవరి 12:

ఛత్తీస్‌గఢ్‌లో బీజాపూర్ జిల్లాలో ఆదివారం జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. భూపాలపట్నం, మద్దేడు ప్రాంతాల్లో ఆపరేషన్ చేపట్టిన క్రమంలో మావోయిస్టులు, భద్రత బలగాల మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఇక్కడ బందిపొరా, పోరంజెడ్ అడవుల్లో ఈ ఎదురుకార్పులు చోటు చేసుకున్నాయి. ప్రస్తుతం ఇరు వర్గాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. ఘటన స్థలి నుంచి పోలీసులు పెద్ద ఎత్తున ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. మరో ఘటనలో.. నారాయణపూర్ జిల్లాలోని హెర్‌గైనార్ గుమ్యూర్ కొండల్లో నక్సల్స్ సామాగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

# రేవంత్ రెడ్డి మూలాలు ఆర్‌ఎస్‌ఎస్ లో ఉన్నయ్

కబురు,హైదరాబాద్ జనవరి 12:



మిగతాది 2లో

# సంపాదకీయం



## శ్రమ జీవన సౌందర్యోత్సవం

శ్రమైక జీవన సౌందర్యానికి అద్దంపట్టే పండుగ సంక్రాంతి. పంటలు చేతికొచ్చేటప్పుడు జరుపుకునే వేడుక సంక్రాంతి. ఉన్నత సంప్రదాయల్లో, ఆచార వ్యవహారాల్లో ప్రతి పండుగ వెనుక ఒక చారిత్రక కారణం ఉంది. ఓపిగ్గా పరిశీలిస్తే.. పండుగల వెనుక జాతి చరిత్ర, శ్రమ మూలాలు కనిపిస్తాయి. వాతావరణం, జీవావరణం, పర్యావరణం, భావ చైతన్య మహా సమ్మేళనమే మన పండుగలు అని అనిపిస్తుంది. పల్లె అందాలతో సరదాగా గడపాలి అంటే సంక్రాంతే సరైన సమయం. అలుకు చల్లిన వాకిళ్లు, నేల నలుచెరుగులా పరుచుకున్న ముగ్గులు, గొబ్బెమ్మలతో నిండిన వీధులు ఉంటాయి. ఆ ముగ్గులను చూసినప్పుడు నింగిలోని చుక్కలు దిగివచ్చి ముగ్గుల్లై మురిశాయా.. హరివిల్లులోని వర్ణాలన్నీ ఆ ముగ్గుల్లో.. కొత్త అందాలు పరిచాయా అన్నట్టుగా.. ఆ రంగవల్లులు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటాయి. మధ్యలో గొబ్బెమ్మలు, రేగుపళ్లు, చెరుకు గడలతో ముగ్గులు మరింత సింగారించుకుని సంక్రాంతికి ఆహ్వానం పలుకుతాయి. రంగురంగుల బట్టలు, గంటలు, గజ్జెలతో అలంకరించిన గంగిరెద్దులు, ధాన్యం నిండిన గరిసెలు, నువ్వుల బెల్లంతో చేసిన అరిసెలు, తీరొక్క దినుసులు, పసుపు కుంకుమ, పచ్చటి వాతావరణంలో నువ్వులు తిని నూరేండ్లు బతుకు.. చక్కెర తిని తీయగా మాట్లాడు అంటూ పంచిపెడతారు. సకినాలు, సర్వపిండి, సజ్జ రొట్టెలు, ఆకాశాన్ని తాకే గాలిపటాలతో పిల్లల ఆనందం అంబరమవుతుంది. ఏడాదిలో తొలి పండుగ. తెలుగువారి సొంతమైన పండుగ సంక్రాంతి. సొంత ఊరులో జరుపుకునే పండుగ. ఎక్కడ వున్నా ఈ పండుగకు మాత్రం ఊరికి పోవల్సిందే. అమ్మకోసం, ఊరమ్మ కోసమూ, మట్టివాసన, మధుర స్మృతుల కోసమూ పట్టణాల నుంచి పల్లెకు పరుగెడుతారు. సంక్రాంతి మూడు రోజుల పండుగ. మొదటినాడు భోగి. భోగం అంటే ప్రకృతికి నివేదించే నైవేద్యం. కొత్త బియ్యంతో వండిన పసుపు అన్నం సమర్పిస్తారు. రైతులు ఆ దినాన పశువులను చక్కగా కడిగి వాటి కొమ్ములకు రంగులు అద్దుతారు. ఆ మూగజీవాలను పూలదండలతోనూ అలంకరిస్తారు. ఎడ్లను గౌరవిస్తారు. వ్యవసాయ పరికరాలు, తమ బతుకులను నిలిపే పనిముట్ల పట్ల కృతజ్ఞతాభావం, అవి దైవ సమానాలనే నమ్మకం ప్రస్ఫుటంగా కనబడుతుంది. అందరి జీవితాలలో ఆనందోత్సాహాలను అందించడమే కాక కొత్త వెలుగుల్ని ఇవ్వమని ప్రకృతిని వేడుకునే పండుగ. ఇవన్నీ శ్రమ సంస్కృతిలో భాగమైనవి. పండుగలు అన్నీ మతపరమైనవి కావు. మానవుని ఉత్పత్తి కార్యకలాపాలకు సంబంధించినవి. అంటే వ్యవసాయం, పశుపోషణ వంటివి. ప్రకృతి శక్తులను వశపరచుకున్నప్పుడు మానవుడు సాధించిన విజయాన్ని పురస్కరించుకొని ఈ పండుగలు జరుగుతుంటాయి. కరువు%-% కాటకాలు, విపత్తులు సంభవించినప్పుడు ప్రకృతిలోని వశంకాని శక్తులు అన్నింటిని దేవుడుగా, దెయ్యాలుగా కొలిచారు. కొన్ని పండుగలు పూర్తిగా మత నమ్మకాలపై పుక్కిటి పురాణ కథలతో ఆచార సంప్రదాయాలతో ఉన్నాయి. పండుగలు, జాతర్లు, ఉత్సవాలను మూఢనమ్మకాలనే పేరుతో కొట్టేయడం సరికాదు. తెలుగు రాష్ట్రాల్లో 'సంక్రాంతి', తమిళనాడులో 'పొంగల్' కేరళలో 'ఓణం' ..ఇలా గ్రామీణ ఆర్థిక వ్యవస్థతో కళకళలాడే రోజు. బంతీ, చేమంతి పూలు, రేగుపండ్లు సమృద్ధిగా దొరికే కాలం. ఎడ్లను అలంకరించి, ఆటలు, పాటలతో కూడిన గ్రామీణ ఉత్పత్తితో ముడిబడిన వినోదాల సందర్భం. వీటిలో కూడా పెట్టుబడి ప్రవేశించింది. జూదంగా, వ్యసనంగా తాగుడు వంటి అనాచారాలు ప్రవేశించాయి. వినోదం కాస్తా విషాదమైపోయింది. పండుగల్లో ప్రజా దృక్పథం కొరవడింది. ప్రతి దాంట్లో మంచి సంస్కృతి, శ్రమ సంస్కృతిని గౌరవించాలి, ప్రోత్సహించాలి. మనిషి ఎప్పుడూ ఒంటరిగా లేడు. సమిష్టిగా పోరాడాడు. ప్రకృతిపై విజయాలను సమిష్టిగానే పంచుకున్నారు. నిప్పుపై మానవుని విజయమే, చీకటి నుంచి వెలుగుల ప్రయాణంగా చూశారు. ప్రకృతి ముందు ఓడిపోయినప్పుడు అతీత శక్తుల వైపు, నమ్మకాల వైపు అల్లుకున్నారు. సూర్యుడు, చంద్రుడు, చెట్టు, పుట్ట, పాము దేవుడిగా కొలిచారు. మొదట మానవుడు చెట్టును పుట్టను ప్రసన్నం చేసుకోవడానికి క్రతువులు ఆచరించాడు. వ్యవసాయ సమాజంలో ఋతుచక్రాన్ని తనకు అనుకూలంగా మలచుకునేందుకు ప్రత్యేక పూజలు చేశాడు. ధాన్యం జీవనాధారం కనుక ధాన్యలక్ష్మీ, ధనం జీవితంలో భాగమయ్యాక ధనలక్ష్మి పేరుతో కొలిచారు. వ్రతాలు, యాగాలు, దీక్షలు చేశారు. అర్థంకాని ప్రతి సమస్య ఆధ్యాత్మికం వైపు మరలింది. స్వార్థంతో ఒక జాతిని మరొక జాతి పీడించడం మొదలైనప్పుడే... ఆ పీడన నుండే విముక్తి కోసం పోరాటాలు జరిగాయి. జయాపజయాలు, పర్వదినాలు, దుర్దినాలుగా మారి మన సంస్కృతిలో భాగమయ్యాయి. పరాయి పీడన నుంచి విముక్తి కోసం జరిగిన పోరాటంలో నేలకొరిగిన వీరుల జన్మదినాలు పర్వదినాలైనాయి. పరాయి పాలన నుంచి విముక్తి జరిగిన దినాలు ముఖ్యమైన జాతీయ పండుగలయ్యాయి. 'కప్పం కట్టనుపో..' అన్న ప్రతి వారికి కత్తిలాంటి జ్ఞాపకం సమ్మక్క, సారక్కలు, గిరిజన వీరుడు కొమరం భీం, కేశ్లాపురం జాతర, కేవల్ కిషన్ జాతర, పండుగ సాయన్న, అమరుల శౌర్యాన్ని జాతర రూపంలో ప్రతి ఏడాది స్మరించుకుంటారు. నృత్యం, సంగీతం, ఆట, పాటలతో సంబురపడతారు. ఇదంతా మానవుడు సమిష్టి కృషితో సంపాదించిన భౌతిక సంపద, సాంస్కృతిక వారసత్వం. శ్రమ ఫలించి గాదెలు, గరిసెలు నిండిన రోజు సంక్రాంతి ఉత్పత్తితో ముడిబడింది. ఇది పూర్తిగా వ్యవసాయదారుల పంటల పండుగ. దేశ జనాభాలో 70 శాతం గ్రామీణ జనాభా. వ్యవసాయమే ప్రధాన జీవనాధారం. విదేశీ, స్వదేశీ, కార్పొరేట్ వినిమయ సంస్కృతి నుంచి కూడా పండుగలు ప్రమాదాలను ఎదుర్కొంటున్నాయి. కార్పొరేట్ సంస్థలు తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ప్రజా సంస్కృతిని వికృతపరుస్తున్నాయి. ప్రజా కళలను ప్రచార సరుకులుగా మార్చి సొమ్ము చేసుకుంటున్నాయి. ప్రగతిశీలురు, అభ్యుదయ వాదులు ఈ నీతి బాహ్య వ్యవహారాల్లో జోక్యం చేసుకోవాలి. జాతి జనులు అభివృద్ధి నిరోధక మార్గం పట్టకుండా నిత్యం కనిపెడుతూ వుండాలి. అభివృద్ధి నిరోధక శక్తులు, మతతత్వ శక్తులు ఆయా సందర్భాల్లో ఆధిపత్యం వహించి తమ భావజాలాన్ని వ్యాపింపజేయకుండా అడ్డుకోవాలి. కార్పొరేట్ సంస్కృతి, వినిమయ సంస్కృతి వికృత మార్గం నుండి కాపాడాలి. మార్పులను అభివృద్ధికర మార్గం వైపు జరిగే విధంగా కృషి చేయాలి. ప్రజా సంస్కృతి, ప్రత్యామ్నాయ సంస్కృతికి అవసరమైన పరిస్థితులు కల్పించాలి. శ్రమకు గౌరవం దక్కాలి. శ్రమ సంస్కృతిని ప్రోత్సహించాలి. శాంతి క్రాంతుల పతంగులను విశ్వవీధిన ఎగరవేద్దాం! అదే నిజమైన సంక్రాంతి.

# నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం కన్నుమూత

మొదటిపేజీ తరువాయి

గత కొన్ని రోజులుగా హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఇటిక్యాలలో 1951 మే 22న జన్మించిన జగన్నాథం నాలుగు పర్యాయాలు ఎంపీగా గెలిచారు. 1996, 1999, 2004, 2009లో ఎంపీగా విజయం సాధించారు. 3 సార్లు తెదేపా, ఒకసారి కాంగ్రెస్ తరఫున గెలిచారు. దిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగానూ సేవలందించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు బీఎస్పీలో చేరారు.

### సీఎం రేవంత్ రెడ్డి సంతాపం..

మందా జగన్నాథం మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. నాగర్ కర్నూల్ లోక్‌సభ సభ్యుడిగా, సామాజిక, తెలంగాణ ఉద్యమకారునిగా మందా జగన్నాథం పాత్ర తెలంగాణ రాష్ట్రంలో మరపురానిదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో క్రియాశీలక పాత్ర పోషించారని రేవంత్ రెడ్డి కొనియాడారు. జగన్నాథం మరణం తెలంగాణకు తీరని లోటు అని అన్నారు.

# రేవంత్ రెడ్డి మూలాలు ఆర్‌ఎస్‌ఎస్ లో ఉన్నయ్

మొదటిపేజీ తరువాయి

**- ఎమ్మెల్సీ కవిత**

సీఎం రేవంత్ రెడ్డి మూలాలు ఆర్‌ఎస్‌ఎస్ లో ఉన్నాయన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. అందుకే మైనారిటీల పట్ల ముఖ్యమంత్రి వివక్ష చూపుతున్నట్లున్నారన్నారు. గాంధీల కుటుంబాన్ని చూసి మైనారిటీలు కాంగ్రెస్ కు ఓట్లు వేశారన్నారు కవిత. కానీ ఇప్పుడు మైనారిటీల నమ్మకాన్ని రేవంత్ వమ్ము చేస్తున్నారన్నారు. కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో ఒక్క మత కల్లోలం కూడా జరగలేదని విమర్శించారు కవిత. మతకల్లోలాలను నిరోధించడానికి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ? గంగాజమునా తెహజీబ్ లా ఉన్న తెలంగాణలో చిచ్చుపెడుతున్నారు. మైనారిటీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ విస్మరించింది. మైనారిటీ డిక్లరేషన్ అమలు ఏమైంది ?. మైనారిటీ డిక్లరేషన్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మైనారిటీలకు కేటాయించిన బడ్జెట్ లో కనీసం 25 శాతం కూడా ఖర్చు చేయలేదు. వేల కోట్లు కేటాయించి కేవలం 700 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. షాదీ ముబారక్ కింద రూ. 1.6 లక్షలతో పాటు తులం బంగారం ఇస్తామని రేవంత్ ఎగ్గొట్టారు అని కవిత విమర్శించారు.

# హైడ్రా ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం సెలవు: కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్:**

హైడ్రా ప్రజావాణి కార్యక్రమం సోమవారం (జనవరి 13న) ఉండదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. సంక్రాంతి పండుగ సెలవుల కారణంగా ప్రజావాణిని నిర్వహించలేకపోతున్నామని రంగనాథ్ ప్రకటించారు. ప్రభుత్వ సెలవురోజుల్లో హైడ్రా ప్రజావాణి ఉండదని ఇది వరకే ప్రకటించిన రంగనాథ్.. ఈ విషయాన్ని ప్రజలు గ్రహించాలని సూచించారు. జీహెచ్ఎంసీ, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో మాదిరి.. ప్రతి సోమవారం ప్రజావాణి



కార్యక్రమాన్ని రాణిగంజ్‌లోని బుద్ధ భవన్‌లో ఉన్న హైడ్రా కార్యాలయంలో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 వరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఫిర్యాదులకు 040-29565758, 29560596 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలు, నాలాలు, పార్కుల ఆక్రమణలకు సంబంధించిన ఫిర్యాదులను హైడ్రా అధికారులు స్వీకరిస్తున్నారు.

# మాజీ MP మంద జగన్నాథం మృతికి టీపీసీసీ చీఫ్

**హైదరాబాద్:**

నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథం మృతి పట్ల టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సంతాపం తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజక వర్గం నుంచి నాలుగు సార్లు ఎంపీగా విజయం సాధించిన మంద జగన్నాథం తెలంగాణ పోరాటంలో క్రియాశీలకంగా పని చేశారని ఈ సందర్భంగా మహేష్ గౌడ్ గుర్తు చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. మంద జగన్నాథం కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని అన్నారు. మంద జగన్నాథం మృతి పట్ల మాజీ ఎంపీ, ప్రస్తుత పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ కూడా సంతాపం వ్యక్తం చేశారు. మంద జగన్నాథంతో సహచర పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసిన అంజన్ కుమార్ యాదవ్.. అనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గత




కొంత కాలంగా అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్?లో చికిత్స పొందుతోన్న మంద జగన్నాథం.. ఆరోగ్యం విషమించడంతో 2025, జనవరి 12న తుదిశ్వాస విడిచారు. మంద జగన్నాథం మృతి పట్ల ఆయన సహచరులు, పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. రేపు (జనవరి 13) ఆయన స్వస్థలంలో జగన్నాథం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. నిమ్స్ లో చికిత్స పొందుతోన్న మంద జగన్నాథంకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, దామోదర రాజ నర్సింహా ఆసుపత్రిలో చికిత్స పొందుతోన్న జగన్నాథంను పరామర్శించి మెరుగైన వైద్య సహాయం అందించాలని ఆదేశించిన విషయం తెలిసిందే.

# సంక్రాంతికి చలో..

మొదటిపేజీ తరువాయి

ఏపీ నుంచి హైదరాబాద్ వచ్చే వాటి కోసం 4 గేట్లు కేటాయించారు. రైళ్లలో రిజర్వేషన్ దొరక్కపోవడం, ప్రైవేటు బస్సుల్లో ఛార్జీలు భారీగా ఉండటంతో కొంత మంది బైక్‌లు, కార్లలో వెళ్తున్నారు. ఆదివారం వేకువజాము నుంచే హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో రద్దీ నెలకొంది. మరోవైపు ప్రయాణికులతో బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలో రద్దీ పెరిగింది. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే మార్గంలో వాహనాలు కిక్కిరిశాయి. నగరం నుంచి జిల్లాలకు వెళ్లే మార్గాల్లోనూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎంజీబీఎస్, జేబీఎస్, దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్లు, ఎల్బీనగర్ కూడలిలో ప్రయాణికుల రద్దీ నెలకొంది.

# కౌశిక్ రెడ్డిపై సీరియస్ యాక్షన్ తీసుకుంటాం: మంత్రి శ్రీధర్ బాబు



కరీంనగర్ కలెక్టరేట్లో ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్?ల మధ్య జరిగిన వాగ్వాదంపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పేదవానికి మేలు జరిగే కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తన ఏ మాత్రం బాగోలేదని ఫైర్ అయ్యారు. పోలీస్?లు అదుపు చేసిన ఆగకపోవడం దారుణమని అన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు మంత్రి శ్రీధర్ బాబు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# కన్న ఊరు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రంథాలయానికి సామాగ్రి పంపిణీ

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,జనవరి 11 :** నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కన్న ఊరు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రంథాలయానికి లక్షల విలువచేసే పుస్తకాలు,కుర్చీలు,రైటింగ్ ప్యాడ్లు,ఫ్రిజ్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి సమక్షంలో నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో పలువురు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 2009 బ్యాచ్ కు చెందిన వారందరూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారిని వారికి స్ఫూర్తినిచ్చే విధంగా పలు సలహాలు సూచనలు



ఇచ్చి పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ఆదివారం పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు కన్న ఊరు వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 2009 బ్యాచ్ కి సంబంధించిన వారందరూ స్ఫూర్తినిచ్చే పలు అంశాలను వారికి తెలిపారు.లైబ్రరీ ప్రత్యేకతను పుస్తకాల ప్రాముఖ్యతను తల్లిదండ్రుల కష్టాల ముందు ఉద్యోగాల కొసం పోటి పరిక్షలకు పడే కష్టం పెద్ద రిస్కేమి కాదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు జి.కె. ప్రసాద్,జగడంనరేష్,వేణు తదితరులున్నారు.

## బాన్సువాడలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**కబురు న్యూస్, బాన్సువాడ జనవరి 12**

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆదివారం బాన్సువాడ బిజెపి పార్టీ శాఖ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు వివేకానంద జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకుని దేశ భవిష్యత్తుకు ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిదురా సాయిలు, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు కోణాల గంగారెడ్డి, చీకట్ల రాజు, అశ్విన్, భూమేష్,గంగారం, అశోక్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



**కబురు న్యూస్,నిజామాబాద్ స్పోర్ట్స్,జనవరి 12 :**




డైరెక్టర్ అఫ్ యూత్ సర్వీసెస్ వారి అదేశానుసారము ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం స్థానిక రామకృష్ణ సేవ సమితి,గంగాస్తాన్ ఫేస్-2లో ఘనంగా నిర్వహించారు.రామకృష్ణ సేవ సమితి,జిల్లా యువజన క్రీడల కార్యాలయము సంయుక్తంగా కార్యక్రమమును నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తృత్వ,పెయింటింగ్,గ్రూప్ డిస్కషన్,ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమములో జిల్లా యువజన,క్రీడల అధికారి జే.ముత్తెన్న,రామకృష్ణ సేవ సమితి అధ్యక్షులు సాయి ప్రసాద్,ఉపాధ్యక్షులు శ్రీ రామ్ చందర్ రావ్,సెక్రెటరి బచ్చు గోపాల్,ఫౌండర్ సెక్రెటరి తోట రాజశేకర్,డాక్టర్ రవి తేజ సైకియాట్రిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ ను సత్కరించిన ముదిరాజ్ సంఘం నాయకులు



**కబురు న్యూస్ బీర్కూరు జనవరి 12**



బీర్కుర్ మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘ నాయకులు ఆదివారం బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మంత్రి అంజవ్వ గణేష్ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజులకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవినీ కట్టబెట్టినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పీరయ్య, పోగు నారాయణ, సొసైటీ డైరెక్టర్ బండి సాయిలు యాదవ్, సంఘ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తపస్ ఆధ్వర్యంలో ఘనంగా వివేకనంద జయంతి వేడుకలు

**కబురు న్యూస్ బాన్సువాడ జనవరి 12**



బాన్సువాడ పట్టణంలోని రెడ్డి సంఘంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో వివేకనంద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి భూనేకర్ సంతోష్ మాట్లాడుతూ భారతీయ సంప్రదాయ ధర్మాలను వేదాలను ప్రచారం చేసిన మహోన్నత వ్యక్తి ఆశయాలను ఆచరించి ఆయన అడుగుజాడల్లో నడిచి దేశం కోసం పనిచేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భూనెకర్ సంతోష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్ ఆర్య, రమేష్ కుమార్, ప్రకాష్, సాయిలు, కిష్టయ్య, నరసయ్య, శ్రీకాంత్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ లో ఘనంగా ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



**కబురు న్యూస్ బాన్సువాడ, జనవరి 12**

బాన్సువాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి ఆదేశానుసారం క్యాంప్ కార్యాలయంలో ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలలో భాగంగా పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబర్ సింగ్, సొసైటీ డైరెక్టర్ బండి సాయిలు యాదవ్,నవీన్ రెడ్డి, నరేష్ రాథోడ్, ఖాదర్, నీలం రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వివేకానందుని జీవితం అందరికీ ఆదర్శప్రాయం... మండల అధ్యక్షుడు తుకారం



**కబురు న్యూస్, మద్నూర్, జనవరి 12**

మద్నూర్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు తుకారం ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుకారం మాట్లాడుతూ వివేకానందుని జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఆయన ఆశయాలను ఆచరించి యువత దేశాన్ని ముందుకు నడిపించాలన్నారు.. ఈ కార్యక్రమంలో నాయకులు యాదవరావు, కృష్ణ, అజయ్ ,సంతోష్ ,నాగేష్, రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మకర సంక్రాంతి ఉత్సవం



**కబురు న్యూస్, బాన్సువాడ, జనవరి 12**

బాన్సువాడ పట్టణంలోని రెడ్డి సంఘంలో ఆదివారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మకర సంక్రాంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్రాంతి అంటే నమైక్ క్రాంతి సూర్యుడు ఈ రోజున మకర సంక్రమణం సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశిస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణం రాములు, బేజుగం సత్యనారాయణ, క్రాంతి కుమార్, బాలరాజ్, స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ్స్ కాలనీలో ముగ్గుల పోటీలు...



**కబురు న్యూస్,బోధన్ జనవరి 12..**



బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ గౌడ్స్ కాలనీలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మకర సంక్రాంతి పండగ సందర్బంగా గౌడ్స్ కాలనీ సభ్యులు, బజరంగ్ దళ్ గణేష్ మండలి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కాలనీలో ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. ముగ్గుల పోటీలలో 48మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ తాజా మాజీ గవర్నర్ లయన్ వేమూరి లక్ష్మి హాజరయ్యారు. ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి మొదటి, దృతీయ, తృతీయ బహుమతులు అందజేశారు. అదేవిధంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన లయన్ వేమూరి లక్ష్మి గెలుపొందిన వారికి వారి పక్షాన బహుమతి అందించారు. ఈ సందర్బంగా ముగ్గుల పోటీలను ఎంతో ఘనంగా నిర్వహించిన గణేష్ మండలి ఉత్సవ కమిటీ సభ్యులకు కాలనీ వాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ శ్యామ్ సుందర్ పహడే, గణేష్ మండలి ఉత్సవ కమిటీ సభ్యులు, గౌడ్స్ కాలనీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి...



**కబురు న్యూస్,బోధన్ జనవరి 12..**

బోధన్ పట్టణంలో వివేకానంద స్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద 162వ జయంతి, హిందూవాహిని ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో హిందూ వాహిని ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ముందుగా స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వక్త దేవోల్ల శంకర్, హిందూవాహిని జిల్లా సహ సంయోజక్ పులి సాయిలు, జిల్లా సమాచార ప్రముఖ్ సురేష్ పటేల్, హిందూవాహిని నాయకులు అయ్యప్ప, ఒడ్డెన్న, శివబాలు, శ్రవణ్, నవీన్,రాజు, అంకు మహేష్, ఏబీవీపీ నాయకులు తలాండే ఈశ్వర్ కుమార్, లక్ష్మణ్ చవాన్, బిజెపి సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, సుధాకర్ చారి, బాలరాజు, సన్రైజ్ హాస్పిటల్ క్యాంపు కోఆర్డినేటర్ సిరివేసి సంతోష్, ఆసుపత్రి సిబ్బంది, హిందదూ వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ ధ్యానంతో పాటు శాఖాహారమే భుజించాలి

**- సలహాదారు సుధీర్ రెడ్డి...**

**కబురు న్యూస్,వెల్పూర్,జనవరి 12 :**



ప్రతి ఒక్కరు ఆనందమైన జీవితం కోసం ధ్యానం తో పాటు శాకారమే భుజించాలని పిరమిడ్ ట్రస్ట్ ప్రధాన సలహాదారు సుధీర్ రెడ్డి అన్నారు.ఆదివారం వేల్పూర్ మండలంలోని పడిగెల్ గ్రామంలో అహింసాయుత శాఖాహార ర్యాలీని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాయి కృష్ణారెడ్డి,గంగారం బావయ్య,దయానంద్,లక్ష్మణ్,లక్ష్మారెడ్డి,శ్రీనివాస్ సాయన్న తదితరులు పాల్గొన్నారు.

# కబురు తెలుగు దినపత్రిక క్యాలెండరును ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కవిత




కబురు న్యూస్,నిజామాబాద్,జనవరి 12 :

కబురు తెలుగు దినపత్రిక నూతన సంవత్సర 2025 క్యాలెండరును బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. ఆదివారం రోజున నిజామాబాదులోని ఆమె నివాసంలో క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం మాట్లాడారు. పత్రికా రంగంలో కబురు తెలుగు దినపత్రిక గత కొన్ని సంవత్సరాల కాలంగా నిలదొక్కుకోవడం శుభ పరిణామమని పేర్కొన్నారు.కలం యోధులు నిరంతరం ప్రజలకు అనుకూలమైన వార్తలు రాస్తూ వారి మన్నన పొందడం గొప్ప విషయమన్నారు.కబురు పత్రికతో పాటు నేటి డిజిటల్ రంగంలో కూడా అందరితో పోటీ పడడం గర్వకారణమని అన్నారు. కబురు తెలుగు దినపత్రిక మరింత ఉన్నత స్థాయికి చేరుకోలంటూ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేష్ గుప్తా, నగర మేయర్ నీతు కిరణ్, జడ్పీ చైర్మన్ దాదన్న గారి విటల్, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ నగర అధ్యక్షులు సిర్ప రాజు,బోధన్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి ఆయేషా ఫాతిమా తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్యులను మోసం చేసిన కేటుగాడి అరెస్టు

కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,జనవరి 12 :



వైద్యులకు రుణాలను మాఫీ చేయిస్తానని నమ్మించి మోసం చేసిన ఓ కేటుగాడిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.నిజామాబాద్ 1వ టౌన్ ఎస్ హెచ్ వో రఘుపతి కథనం ప్రకారం..నిజామాబాద్ నగరంలోని ఖలీల్ వాడికి చెందిన ప్రముఖ వైద్యుడికి హైదరాబాద్ లోని ఖుత్బుల్లాపూర్ లోని కే.వి.రంగారెడ్డినగర్ కు చెందిన బంగారు అప్పారావు రూ.15 లక్షలు తీసుకుని వైద్యుడు తీసుకున్న రూ.50 లక్షల రుణాన్ని మాఫీ చేస్తానని నమ్మబలికాడు.ఈ విషయంలో తనకు పెద్దలు తెలుసునని సెటిల్ మెంట్ చేస్తానని నమ్మించి డబ్బులు తీసుకుని మొఖం చాటేశాడు.అలాగే కోరుట్లకు చెందిన డాక్టర్ వద్ద లోన్ సెటిల్మెంట్ చేస్తానని చెప్పి దాదాపుగా 60 లక్షల వరకు తీసుకున్నాడు.జిల్లాలోని మోర్తాడ్ కి చెందిన డాక్టర్ వద్ద కూడా లోన్ సెటిల్మెంట్ చేస్తానని రూ.12 లక్షలు డబ్బులు తీసుకున్నాడు.ఇతను ఇవే కాకుండా చాలామంది దగ్గర లోన్ సెటిల్మెంట్ చేస్తానని ఎక్కువ మొత్తంలో డబ్బులు దండుకున్నట్లు తెలిసింది.డాక్టర్ల వద్ద మోసంతో తీసుకున్న డబ్బులను రియల్ ఎస్టేట్లో పెట్టుబడులు పెట్టడం,అప్పులు ఇవ్వడం అతని నైజమని అన్నారు.అప్పారావును అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్ హెచ్ వో తెలిపారు.

# ఆరెస్సెస్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూలాలు

- మైనారిటీల పట్ల ముఖ్యమంత్రి వివక్ష చూపడం కారణం అదే...
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అనేక మతకల్లోలాలు...
- మైనారిటీ డిక్లరేషన్ ఎటుపోయింది..ఏమైంది..??
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ కల్వకుంట్ల కవిత...




కబురు న్యూస్,నిజామాబాద్,జనవరి 12 :

మైనారిటీల పట్ల కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా తప్పుబట్టారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూలాలు ఆర్ఎస్ఎస్ లో ఉన్నాయని ఎండగట్టారు.అందుకే మైనారిటీల పట్ల ముఖ్యమంత్రి వివక్ష చూపిస్తున్నట్లున్నారన్న అనుమానం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో మైనారిటీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శీతకన్ను వేసిందని,నమ్మి ఓట్లేసిన వారి నమ్మకాన్ని వమ్ము చేస్తున్నదని మండిపడ్డారు.ఆదివారం రోజున ఎమ్మెల్సీ కవిత నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా నిజామాబాద్ లో జరగనున్న తబ్లిఖీ జమాత్ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో ఒక్క మతకల్లోలం కూడా జరగలేదని,కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అనేక మతకల్లోలాలు జరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు.మతకల్లోలాలను నిరోధించడానికి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు.గంగాజమునా తెహజీబ్ లా ఉన్న తెలంగాణలో చిచ్చుపెడుతున్నారని ధ్వజమెత్తారు.మైనారిటీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని విమర్శించారు.మైనారిటీ డిక్లరేషన్ అమలు ఏమైందని అడిగారు.మైనారిటీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.గాంధీల కుటుంబాన్ని చూసి మైనారిటీలు కాంగ్రెస్ కు ఓట్లు వేశారని,కానీ ఇప్పుడు మైనారిటీల నమ్మకాన్ని వమ్ము చేస్తున్నారని విరుచుకుపడ్డారు.మైనారిటీలకు కేటాయించిన బడ్జెట్ లో కనీసం 25 శాతం కూడా ఖర్చు చేయలేదని,3000 వేల కోట్లు కేటాయించి కేవలం 700 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఎత్తిచూపారు.షాదీ ముబారక్ కింద రూ. 1.6 లక్షలతో పాటు తులం బంగారం ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఎగ్గొట్టారని చెప్పారు.నిజామాబాద్ లో తబ్లిఖీ జమాత్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు.బీఆర్ఎస్ హయాంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశామని గుర్తు చేశారు.నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రభుత్వం సలహాదారు షబ్బీర్ అలీ నిజామాబాద్ కు ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి,గోవర్ధన్ బీగాల గణేష్ గుప్తా,మేయర్ నీతు కిరణ్,జడ్పీ చైర్మన్ దాదన్న గారి విటల్,బిఆర్ఎస్ నగరఅధ్యక్షుడు సిర్ప రాజు,మాజీ కూడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బోధన్ నియోజకవర్గ ఇన్చార్జి ఆయేషా ఫాతిమా తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివేకానంద ఆశయాలను కొనసాగిస్తాం



కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,జనవరి 11 :

స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగిస్తామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్అ న్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గాజుల్ పేట్ లోని వివేకానంద విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం నాయకులు నివాళ్లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ మాట్లాడుతూ,యువతకు స్వామి వివేకానంద సూక్తులు ఎంతో అవసరమని,వారు చూపెట్టిన మార్గంలో నడిస్తే యువత విజయాలు సాధిస్తారన్నారు.ప్రభుత్వాలు యువతకు సహకారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుస్స ఆంజనేయులు.కరిపె రవింధర్,తోట రాజశేఖర్,కోడూరు స్వామి,విజయ్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ లోకి మండల విద్యాధికారి బాల గంగాధర్...



కబురు న్యూస్,బోధన్ జనవరి 12..



విశ్రాంత మండల విద్యాధికారి బాల గంగాధర్ ఆదివారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బోధన్ నియోజకవర్గ ఇన్చార్జ్ కోట గోపాల్ రెడ్డి బాల గంగాధర్ కు తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాల గంగాధర్ మాట్లాడుతూ ముందు నుంచి తెలుగుదేశం పార్టీతో అనుబంధం ఉన్నప్పటికీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాకుండా తెలుగుదేశం పార్టీకి మద్దతు దారుడుగా ఉన్నానని తెలిపారు. అయితే ఇప్పుడు పదవి వివరణ పొందాక సమయం ఉంది కాబట్టి ఈనాటి రాజకీయ పరిణామాల దృష్ట్యా తెలుగుదేశం పార్టీ విలువలు కలిగిన పార్టీ నారా చంద్రబాబునాయుడు విజినరీ, అభివృద్ధి సంక్షేమం పాటుపడుతున్న క్రమంలో ప్రత్యక్షంగా రాజకీయాల్లోకి వచ్చి తెలుగుదేశం పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. బోధన్ నియోజకవర్గ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ ఇంచార్జ్ దేగం యాదగౌడ్, సీనియర్ నాయకులు హనుమంతరావు, పావులూరి వెంకటేశ్వరరావు, బొబ్బ నరసింహారావు, రమేష్, ముమ్మనేని సాయిబాబా, రావెల శ్రీనివాస్, కృష్ణారెడ్డి, భాస్కర్, సచిన్ పటేల్, విట్టల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడను బంగారు వాడగా మార్చింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్... ఎమ్మెల్సీ కవిత

- బాన్సువాడ ప్రజలు చరిత్ర తిరగరాసిన ప్రజలు.... ఎమ్మెల్సీ కవిత
- ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికిన బారాస శ్రేణులు




కబురు న్యూస్ బాన్సువాడ, జనవరి 12

గత బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో పదివేల కోట్ల నిధులతో బాన్సువాడ ను బంగారు వాడగా మార్చింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆదివారం ఎమ్మెల్సీ బాన్సువాడ పర్యటన నేపథ్యంలో విచ్చేసిన ఎమ్మెల్సీ కవితకు మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ ఆధ్వర్యంలో కొయ్య గుట్ట చౌరస్తాలో బారాస శ్రేణులతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపానికి ఎమ్మెల్సీ కవిత పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆటోలు ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీతో పట్టణానికి చేరుకోగా తాడుకోల్ చౌరస్తాలో బోనాలు బతుకమ్మలతో మహిళలు స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఆమె ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మున్సిపల్ వైస్ చైర్మన్ పార్టీ పట్ల చూపుతున్న విధేయత కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటు కష్టకాలంలో పార్టీకి అండగా ఉంటున్నందుకు అయినను పార్టీ ఎప్పుడు గుర్తుకు పెట్టుకుంటుందని మున్సిపల్ వైస్ చైర్మన్ ను ఆమె అభినందించారు. బోనాలు, బతుకమ్మలతో, ఆటోలు వాహనాలతో ర్యాలీతో ఘన స్వాగతం జీవితంలో మర్చిపోలేనన్నారు. బాన్సువాడ కార్యకర్తలు బంగారం లాంటి కార్యకర్తలనీ బాన్సువాడ పై గులాబీ జెండా ఎగురవేసేంతవరకు కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు.. నాయకులు వస్తుంటారు పోతుంటారు కార్యకర్తలే పార్టీకి బలమైన పునాదన్నారు. స్పీకర్ గా పోటీ చేసిన వ్యక్తి గెలవలేరని అనే ఆనవాయితీని బాన్సువాడ ప్రజలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసిన ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే పోచారం శ్రీనివాస్ రెడ్డి కష్టకాలంలో పార్టీకి నాయకునికి అండగా ఉండాల్సిన సమయంలో పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడాన్ని బాన్సువాడ ప్రజలు క్షమించరన్నారు..

## పది సంవత్సరాల్లో 10 వేల కోట్లతో అభివృద్ధి..

బాన్సువాడ నియోజకవర్గానికి పదేళ్లలో పదివేల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తే కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన పోచారం శ్రీనివాస్ రెడ్డి సంవత్సరంలో 1000 కోట్ల రూపాయలు ఎందుకు తీసుకురాలేదనీ ప్రశ్నించారు. గత పది ఏళ్లలో 30 వేల కెసిఆర్ కిట్లు అందజేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క కెసిఆర్ కిట్టు అయిన అందజేశార అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి ఇవ్వలేనని నిధులు బాన్సువాడ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కేటాయించారని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోతే ఎందుకు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పార్టీ కష్టకాలంలో అండగా ఉన్న మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబెర్, మోచి గణేష్, కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్, మాజీ జెడ్పీ చైర్మన్ దఫేదర్ రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, నాయకులు మోచి గణేష్, రమేష్ యాదవ్, నరసింహులు గౌడ్,శివ సూరి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ఖబర్దార్ ఎమ్మెల్యే

**- మాజీ జెడ్పిటిసి బిజేపి కంటేస్టెడ్ ఎం ఎల్ ఏ విజయ్ కుమార్**


**- పనులు మొదలు పెట్టేవరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయి- నస్కల్ గ్రామస్తులు**



కబురు న్యూస్, .నిజాంపేట్

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు అయిన నస్కల్, రాంపూర్, నందగోకుల్, చల్మెడ, రోడ్డు పనులు మొదలుపెట్టి మధ్యలోనే నిలిపివేయడం తో నాలుగు గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని మండల మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న నస్కల్ గ్రామ ప్రజలకు సంఘీభావం తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడుపాయలకు, చర్చికి నిధులను తీసుకువచ్చిన ఎమ్మెల్యే నస్కల్ రోడ్డు పనులకు నిధులను ఎందుకు ఇప్పించడం లేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ఖబర్దార్ ఎమ్మెల్యే అంటూ మండిపడ్డారు .ఎన్నికలలో ప్రచారానికి వచ్చినప్పుడు ఈ రోడ్డు పరిస్థితి చూశారు కదా గెలిచిన తర్వాత రోడ్డును బాగు చేయిస్తానని చెప్పి ఇప్పటికీ సంవత్సరం అవుతున్న పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో 'ఏ ఆర్ ఆర్ ' అనగా (ఎనుముల రేవంత్ రెడ్డి )కి టాక్స్ చెల్లించాలని , నియోజకవర్గంలో ' ఎం ఆర్ ఆర్ ' (మైనంపల్లి రోహిత్ రావు ) కు టాక్సులు వీరికి చెల్లించినట్లయితే బిల్లులు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. హంగులు ఆర్భాటాలతో ప్రచారాలు చేసుకుంటున్నారు తప్ప అభివృద్ధి చేయడం లేదని ఏ ఒక్క రోడ్డు కూడా వేసింది లేదన్నారు. గతంలో మీ నాన్నగారు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మెదక్ ను ఎలాంటి అభివృద్ధి చేయలేదని మాటలు చెప్తున్నారు తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. రోడ్డు పనులను మొదలు పెట్టనట్లయితే నాలుగు గ్రామాల ప్రజలతో గడపగడపకు తిరిగి పాదయాత్ర చేయడం జరుగుతుందన్నారు. సిపిఎం నాయకురాలు బాలమణి మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రస్తుతము కాంగ్రెస్ ప్రభుత్వము ద్వంద విధానాలు వ్యవహరిస్తుందన్నారు. నాలుగు గ్రామాలకు వెళ్లే రోడ్డు కంకర పోసి విడిచిపెట్టినందున ద్విచక్ర వాహనాలు నడవలేకపోతున్నాయని అనేక యాక్సిడెంట్లు అవుతూ ఎంతోమంది ప్రాణాపాయంలో హాస్పిటల్ లో కాళ్లు చేతులు విరిగి అవస్థలు పడుతున్నారని అన్నారు. రోడ్డు పనులు మొదలు పెట్టనట్లయితే నాలుగు గ్రామాల నుండి మహిళలను తరలించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతానన్నారు . ఈ కార్యక్రమంలో దుబాసి సంజీవ్, దేషెట్టి లింగం, ఎల్లం యాదవ్, దుర్గయ్య.శంకర్ గౌడ్ , సిద్ధరాంరెడ్డి, జిపి స్వామి, అబ్దుల్ పాషా, జాల పోచయ్య, గరుగుల సుధాకర్, మెట్టు లింగం, తమ్మలి మురళి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గోదాదేవి రంగనాయకుల కళ్యాణంలో జువ్వాడి కృష్ణారావు..



కబురు న్యూస్,కోరుట్ల::

కోరుట్ల పట్టణంలోని పురాతన శ్రీ వేణుగోపాల స్వామిఆలయంలో బండలింగాపూర్ఆలయాల్లో ధనుర్మాసం ఉత్సవాలను పురస్కరించుకొని గోదాదేవి రంగనాయకుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ కళ్యాణోత్సవాల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం స ష్యశ్యామలంగా పాడిపంటలతో తులతూగాలని ప్రజలు సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణారావుతో పాటు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి కోరుట్ల మున్సిపల్ వార్డు కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం కాంగ్రెస్ నాయకులు పుప్పాల ప్రభాకర్ వెలుముల శ్రీనివాసరావు రామానుజమ్ శేఖర్ జంగా గంగ స్వామి తదితరులు పాల్గొన్నారు

# పోషన్న స్మారక క్రికెట్ టోర్నమెంట్



కబురు న్యూస్, కోరుట్ల: జనవరి12

కథలపూర్ మండలం దూలూరు గ్రామంలో జూపాక పోషన్న అనారోగ్యంతో మృతి చెందగా ఆయన పేరిట స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను ఘనంగా నిర్వహహించారు. ఈ టోర్నమెంట్ ను ధూలూర్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు క్రీడాకారులు కాంగ్రెస్ నాయకులు ఎండి. అజీమ్ కాయితి నాగరాజు వి. శ్రీహరి గోపిడి ధనుంజయ్ నల్ల రంజిత్ గడ్డ కిరణ్ అరుణ్ లింగా గౌడ్ సురేష్ నవీన్ పాల్గొన్నారు.

# నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కి మల్లాపూర్ పద్మశాలీల కృతజ్ఞతలు



కబురు న్యూస్, జనవరి 12

మల్లాపూర్ మండల కేంద్రంలో నంది చౌరస్తా పద్మశాలి సంఘ భవనానికి వారి కేంద్ర ఎంపీ నిధులు ప్రకటించిన నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ కు ఇక్కడ పద్మశాలిలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మల్లాపూర్ మండల బిజెపి నూతన అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మల్లాపూర్ మండల పద్మశాలీలు ఎల్లవేళలా అనాది నుండి భారతీయ జనతా పార్టీకి వెన్నుముకగా నిలిచారని గుర్తుచేస్తూ అలాగే భారత ప్రధాని నరేంద్ర మోడీ కల్పిస్తున్న ప్రభుత్వ పథకాలను ఇంటింటా ప్రచారం చేసే బాధ్యత ప్రతి ఒక్క భాజపా కార్యకర్తపై ఉందని అలాగే ఎంపీ నిధుల నుండి మల్లాపూర్ నంది చౌరస్తా పద్మశాలీల సంఘ భవనానికి నాలుగు లక్షల రూపాయలు మాన్యశ్రీ ఎంపీ ధర్మపురి అరవింద్ కేటాయించారని అలాగే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలని సూచించారు అలాగే పుర ప్రముఖులు విద్యా ప్రదాత ప్రస్తుత పద్మశాలి సంఘం అధ్యక్షులు సిరిపురం రవీందర్ మాట్లాడుతూ పద్మశాలి కుల సభ్యుల ఉన్నతికి పాటుపడుతున్న అలాగే కుల సంఘ భవన నిర్మాణానికి ప్రస్తుతం అవసరమైన నిధులు మంజూరు చేసిన గౌరవ నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అలాగే మల్లాపూర్ మండల పద్మశాలీల పట్ల వారి యొక్క ఎనలేని ప్రేమను చూపిన మల్లాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోపిడి శ్రీనివాస రెడ్డికి అలాగే కోరుట్ల నియోజకవర్గ మల్లాపూర్ మండల ఇన్చార్జి వడ్డేపల్లి శ్రీనివాస్కి పద్మశాలీల ఔనత్యానికి పాల్పడుతున్న ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ నాయకులు పద్మశాలిలకు చేస్తున్న ఎనలేని సేవలను గుర్తు చేసుకుంటూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో మల్లాపూర్ మండల పార్టీ ఇంచార్జి వడ్డేపల్లి శ్రీనివాస్ భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఎర్ర రాజు లవంగ శివ ఇల్లెందుల మనోజ్ ముస్కరీ రాజకుమార్ శక్తి కేంద్రం ఇన్చార్జి కనుక రాకేష్ భారతీయ కిసాన్ సంఘ సభ్యులు మొరపు జలపతి పద్మశాలి కుల బాంధవులు చిప్ప రాజం చిప్ప భరత్ చిప్ప రవీందర్ చిప్ప లక్ష్మను చింతకింది రాజు గూడూరు ప్రవీణ్ సిరిపురం లక్ష్మీరాజం పోతు సురేషు అడ్డగట్ల ప్రసాదు చిలుక తుక్కారాం పాల్గొన్నారు

# మాతంగి సునీత ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు...



- మాజీ మంత్రివర్యులు మాతంగి నరసయ్య స్మారకార్థం

కబురు న్యూస్, రామగుండం జనవరి, 12:

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం 46వ డివిజన్లోని మాతంగి కుటీర పరిశ్రమ మైదానంలో సంక్రాంతి పండుగ సందర్బంగా మాతంగి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గులతో మైదానాన్ని ముస్తాబించారు.ఈ సందర్భంగా మాతంగి సునీత మాట్లాడుతూ ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలందరికి అభినందనలు తెలియచేసారు.మన పుట్టిన ఊరును మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడం అనేది చాలా ముఖ్యం మన పిల్లలకు నేటి తరానికి మన పండుగలువాటి గొప్పతనాన్ని గుర్తుచేస్తూ మన సంస్కృతి సంప్రదాయాలు కాపాడెలా చూడాలన్నారు.అలాగే ముగ్గుల పోటీ లో పాల్గొన్న ప్రతి మహిళలకు ఔత్సాహిక బహుమతులు అందచేశారు. అందులో మొదటి బహుమతి గా సరోజన,ద్వితీయ బహుమతి అనూష , తృతీయ బహుమతి నల్లాల జ్యోతి,లు బహుమతులు అందుకున్నారు.అనంతరం ముఖ్య అతిథులు మాతంగి సునీత ను ఘనంగా సన్మానం చేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాతంగి రేణుక ,దుబ్బా కోటేష్ ,రగుపతి , నెరేల రాజు ,రాజేశం రాస మల్ల రవితేజ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రణాళిక లేకుండ ఏకపక్షంగా వేవహారిస్తూ విధ్వంసానికి పాల్పడుతున్న ఎమ్మెల్యే

**- ఎమ్మెలే వింతపోకడలతో జనం అవస్థలు పడుతున్నారు.**

**- హెచ్.ఎం.ఎస్ పెద్దపల్లి జిల్లా ఆద్యక్షుడు తోటవేణు**



కబురు న్యూస్, రామగుండం జనవరి, 12:

గతంలో ఎన్నడూ లేని విధంగా సింగరేణిని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చెరబట్టి సింగరేణి కార్మికుల సంక్షేమ,సామాజిక విధ్వంసానికి పాల్పడుతున్నదని 'హింద్ మజ్దూర్ సభ' పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు తోటవేణు ఆరోపించారు.ఈ మేరకు గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఆదివారం నాడు క్వార్టర్ నిర్వాసిత కార్మికులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సంధర్భంగా తోటవేణు మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే గోదావరిఖని అభివృద్ధి పేరిట, ఎలాంటి హేతుబద్దత, ప్రణాళికా లేకుండా నిరంకుశంగా, ఏకపక్షంగా వవహరిస్తూ సామాజిక విధ్వంసానికి పాల్పడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం సింగరేణి రిజియన్ అధికారులను తన చెప్పు చేతల్లో పెట్టుకుని, చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ సింగరేణి కార్మికుల హక్కులను కాలరాస్తూ భయబ్రాంతులకు గురిచేస్తున్నాడన్నారు. సింగరేణి అధికారులు కూడా ఇక్కడి ఎమ్మెల్యేకు వంతపాడుతూ, తానా అంటె తందానా అంటూ ఇల్లీగల్గా వ్యవహరిస్తూ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. రామగుండం ఎమ్మెల్యే మతి లేకుండా చేపడతున్న పనులకు సింగరేణి వత్తాసు పలుకుతూ పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తుండటం సిగ్గుచేటని ఆరోపించారు. పోయిన సంవత్సరం రూపొందించిన శిలాఫలకాన్ని, అందులో పేర్కొన్న 20 మంది ప్రముఖులు లేకున్నా, నిస్సిగ్గుగా ఆవిష్కరించి, బడ్జెట్ అనుమతులు లేకుండానే షాపింగ్ కాంప్లెక్స్ నకు సింగరేణి 20 కోట్లు ఇచ్చిందని ప్రచారం చేయడం సహించరానిది అన్నారు.ఇకనైనా సింగరేణి ఆర్జీ - 1 అధికారులు కార్మిక పక్షపాతిగా వ్యవహరించి వారి న్యాయమైన కోరికలను తీర్చి పరిష్కారాలను కనుగోవాలన్నారు. లేనిచో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉండి, సమస్య, పోరాటాలు మరింత తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో క్వార్టర్ నిర్వాసితులు, గంపల సమయ్య, పోతరాజు బాస్కర్, పి. శ్రీనివాస్, బత్తుల రాంబాబు, కాంపెల్లి రామస్వామి, బండారి శివ తదితరులు ఉన్నారు.

# మాజీ జెడ్పిటీసీ పంజా విజయకుమార్ ఆద్వర్యం లో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు

కబురు న్యూస్, నిజాంపేట్



నిజాంపేట మండల కేంద్రంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్వామి వివేకానందుడి 162వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాజా మాజీ జెడ్పిటిసి కంటెస్టెడ్ ఎం ఎల్ ఏ పంజ విజయ్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానందుడు చూపిన మార్గంలో భారత దేశ యువత నడవాలని యువత సన్మార్గంలో నడిస్తేనే దేశం బాగుంటుందని, ఆయన ఆశయాలను పునికి పుచ్చుకొని దేశ పౌరులుగా మనము ప్రజలుగా ఆయన ఆశయాలు కనుగుణంగా నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చలిమేటి నరేందర్, సిద్ధారెడ్డి, మహంకాళి నరేష్ ,జిపి స్వామి, అబ్దుల్ పాషా, బండారు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటు తో విలేకరి మృతి...



కబురు న్యూస్, రామగుండం జనవరి, 12:

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని బిగ్ టీవీ రిపోర్టర్ సిరిశెట్టి చిరంజీవి ఆదివారం రోజు గుండెపోటుతో మృతి చెందారు. గత 10 సంవత్సరాల క్రితం స్టూడియో ఎన్ న్యూస్ లో రామగుండం కన్స్యూషన్ రిపోర్టర్ గా గోదావరిఖని ప్రెస్ క్లబ్ కు పరిచయమై అందరూ విలేకరులతో మమేకమై సన్నిహిత్యంగా ఉంటూ బిగ్ టీవీ రిపోర్టర్ గా పని చేస్తున్న సిరిశెట్టి చిరంజీవి గుండెపోటు తో మృతి చెందటం పట్ల గోదావరిఖని ప్రెస్ క్లబ్ తరుపున చిరంజీవి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సంతపాన్ని తెలిపింది.

## స్వామి వివేకానంద ఆశయాలు... యువతకు ఆదర్శం..



బిజెపి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్...

కబురు న్యూస్,, వీణవంక, జనవరి 12.

వీణవంక కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవ ఉత్సవాలనుపురస్కరించుకొని స్వామి వివేకానంద చిత్రపటానికి బీజేపీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు యువతతోనే సాధ్యమని ఏ దేశంలో అయినా యువతే ఆ దేశానికి ప్రతిభ అని ప్రపంచ దేశాలకు సాటి చెప్పినా గొప్ప మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో విశిష్ట అతిథి జిల్లా కార్యదర్శి నరసింహారాజు,ముత్యాల రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి,ఉడుత కుమార్, వరుకోల్ రాజు, రాజు,భూత్ అధ్యక్షులు దాసారపు అశోక్, కంకల సంతోష్, నాగరాజు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

- జిన్నారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించిన స్వామి వివేకానంద 162 వ జయంతి కార్యక్రమం
- జిన్నారం గ్రామ స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల అలంకరణ
- స్వామి వివేకానంద చిత్రపటానికి పూల అలంకరణ చేసిన ముఖ్య నాయకులు
- జి. వెంకటేశం గౌడ్, బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు
- దళిత రత్న డా. ఏర్పుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ తెలంగాణ రాష్ట్ర నాయకులు
- ప్రముఖ సామాజిక నాయకుడు నవభారత్ యువసేన అధ్యక్షులు మెట్టు శ్రీధర్

**జాతీయ భూమి దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డా. ఏర్పుల శ్రీనివాస్.**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో జిన్నారం గ్రామ వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో 162 వ స్వామి వివేకానంద జయంతి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సబ్ అధ్యక్షత వహించిన గోకర్ నికుల్ గౌడ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం ప్రతి ఏడు నిర్వహిస్తూ యువతకు స్ఫూర్తిని ఇవ్వడంలో సంతోషంగా ఉందని, యువజన వారసుల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు జాతీయ నిఖిల్ కోయిల్ అవార్డు గ్రహీత మాజీ ఉమ్మడి రాష్ట్రా యువజన



సంఘాల ఉపాధ్యక్షులు జి. వెంకటేశం గౌడ్, దళిత రత్న డా.ఏర్పుల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు, ప్రముఖ సామాజిక నాయకులు నవభారత్ నిర్మాణ యువసేన అధ్యక్షులు మెట్టు శ్రీధర్ మాట్లాడుతూ భారతదేశం గర్వపడే విధంగా భరతమాత ముద్దుబిడ్డగా స్వామి వివేకనంద చికాగో సర్వమత సమావేశానికి భారతదేశ ప్రతినిధిగా హాజరై భారతదేశ ఔన్నత్యాన్ని ఖ్యాతిని, సాంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి స్వామి వివేకానందుడు అని ఆ మహనీయుని స్ఫూర్తిని తీసుకొని, అడుగుజాడలలో యువత నడుచుకోవాలని సమాజానికి స్ఫూర్తిని ఇవ్వాలని భవిష్యత్ తరాల ప్రజా నాయకులుగా ఎదగాలని సూచించడం జరిగింది. యువతీ యువకులు గొప్ప గొప్ప చదువులు చదివి మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలి అన్నారు, స్వామి వివేకానంద ని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువతరం ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా ప్రజా నాయకులుగా ప్రాతినిధ్యం వహించి భారత దేశ ఔన్నత్యానికి పాటుపడాలన్నారు, యువత చెడు మార్గంలో పోకుండా మంచి మార్గాన్ని ఎంచుకొని సమాజ శ్రేయస్సు కోసం పరితపిస్తూ కంకణబద్ధులై స్వామి వివేకానంద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే లాంటి మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలని భారత దేశ కీర్తిని సాధించాలని యువతరం ఐక్యమై యువజన సంఘాల ద్వారా గొప్ప సంకల్పబలంతో సమాజ మార్పు కోసం కంకణ బదులు కావాలన్నారు, యువతీ యువకులు వివిధ రంగాల్లో ప్రాతినిధ్యం వహించి క్రీడా స్ఫూర్తితో పాటు సామాజిక సేవ స్ఫూర్తిని కలిగి ఉండాలని అన్నారు, మహనీయులు స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా స్వామి వివేకానంద జయంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా రాష్ట్ర బాధ్యులు కే . చెన్న గారు, ఎల్ కె చందర్ గారు రమేష్ ఇంతియాజ్ జత్య నవాజ్ ప్రసన్న కుమార్ సత్యనారాయణ సంతోష్ కుమార్ మొదలైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గొర్ల శ్రీనివాస్ యాదవ్ తాలూకా కన్వీనర్ తాలూకా యువజన సంఘాల సమితి పటాన్చెరు నియోజకవర్గం. గోకరి నిఖిల్ గౌడ్, వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు జిన్నారం.నాయి కోటి రాజేష్ మండల అధ్యక్షులు బి.ఆర్.ఎస్. పార్టీ జిన్నారం మండలం, శ్రీనివాస్ గౌడ్, బి. బ్రహ్మేంద్ర గౌడ్,గోపి,శ్రీధర్ గౌడ్ ,మల్లేష్,,అనిల్, రాజ్ కుమార్,సాయి గౌడ్,శివ,అరుణ్,వికాస్,చిరంజీవి, శేఖర్,సంజీవ్,సాయి,రాజు,అనిల్,సుమంత్,అంకుష్, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందాలి వంద-శాతంగర్భిణీల నమోదు చేయాలి.

## ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరగాలి.పీహెచ్ సి లలో మందులు అందుబాటులో ఉండాలి.

కబురు న్యూస్, దినపత్రిక మెదక్ నర్సాపూర్.

మెదక్ పట్టణంలోమాతా శిశు సంరక్షణ కేంద్రం, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్య శాఖ కు సంబందించిన అన్ని అంశాలలో వంద శాతం పురోగతి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.ఆదివారం. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ మెదక్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, మాతా శిశు సంరక్షణ కేంద్రం ను ఆకస్మికంగా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ముందుగా సిబ్బంది హాజరు పట్టికలు, మందుల స్టాక్ రిజిస్టర్ , ఓపి రిజిస్టర్ ను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో అన్ని సబ్ సెంటర్ , పీ హెచ్ సి , జిల్లా ఆసుపత్రిలో ప్రజల కు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు పీ హెచ్ సి ల వైద్య అధికారులతో, ఏ ఎన్ ఎమ్ ఆశ లతో ఓ పి, గర్భిణీ నమోదు తదితర అంశాలను అడిగి





తెలుసుకున్నారు.అలాగే పి హెచ్ సి, వైద్య అధికారులు సబ్ సెంటర్ సిబ్బంది తో రివ్యూ చేసుకోవాలన్నారు .వైద్య శాఖ కు సంబందించిన అన్ని అంశాలలో వంద శాతం పురోగతి రావాలన్నారు.దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు.అంగన్వాడీ,ప్రభుత్వ పాఠశాల లో 1 సంవత్సరం నుండి 15 సంవత్సరాలు గల విద్యార్థులను ఆర్ బి ఎస్ కె టీం క్షుణ్ణంగా పరిశీలించి... వారి ఆరోగ్య పరిస్థితుల పైన నివేదిక సమర్పించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి లోనే సాధారణ ప్రసవాలు జరగాలని....ప్రయివేట్ ఆసుపత్రి లో అధిక సంఖ్య లో సి సెక్షన్ లు జరుగుతున్నాయని... దీని మీద వైద్య శాఖ అధికారులు ద్రుష్టి పెట్టాలన్నారు ప్రైవేట్ గైనకాలజిస్ట్ డాక్టర్స్ , సిబ్బంది కి ప్రసూతి సేవలపై ఓరియంటేషన్ ఇచ్చి సాధారణ ప్రసవాలు చేసేలా అవగాహన కల్పించాలన్నారు సబ్ సెంటర్ , పీహెచ్ సి లా వారీగా వైద్య సేవలు మెరుగు పడాలన్నారు ప్రతి పీహెచ్సీలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలన్నారు ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కొండపాక గౌడ సంఘానికి బోర్ మోటర్ పంపిణీ..



అన్నా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి..

కబురు న్యూస్, వీణవంక, జనవరి 12.

అన్నా చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించిన సందర్భంగా ఆదివారం ట్రస్ట్ చైర్మన్ టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, వీణవంక మండలం కొండపాక గ్రామ గౌడ సంఘానికి, గ్రామ దేవాలయాలకు 24 వేల విలువైన బోరు మోటర్ ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీణవంక మండలం యువజన కాంగ్రెస్ నాయకులు ఆవాల రామకృష్ణ,కొండపాక గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మ్యడగోని శ్రీనివాస్,ఎండి సలీం, సాయిని రమేష్,పడాల శంకర్, వడ్లకొండ మల్లయ్య,మ్యడగొని మొగిలి, గట్టు అజయ్,మ్యడగొని సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బిజిగిరిషరీఫ్ గ్రామం లో యువతి మిస్సింగ్ కేస్ నమోద్ చేసిన పట్టణ సి ఐ వరగంటి రవి

కబురు న్యూస్, జమ్మికుంట జనవరి 12


జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన సంగి శంకర్, తండ్రి పేరు రాజయ్య అను వ్యక్తికి ముగ్గురు సంతానం పెద్ద కూతురు సంగి అస్మిత, వయసు 19 సంవత్సరాలు కరీంనగర్లో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతుంది. కరీంనగర్ లోనే హాస్టల్లో ఉంటూ చదువును కొనసాగిస్తుంది. ఇట్టి క్రమంలో సంక్రాంతి సెలవులు రావడంతో స్వగ్రామమైన బిజిగిరి షరీఫ్ కు ఎనిమిదవ తారీఖు రోజున ఇంటికి చేరుకుంది. అయితే హాస్టల్లో తన



దుస్తులు ఉన్నాయని చెప్పి10వ తారీకు రోజున సంఘీ అస్మిత కరీంనగర్ హాస్టల్ నుండి బట్టలు తీసుకు వస్తానని చెప్పి వెళ్ళి రాత్రి తొమ్మిది అయినా కూడా ఇంటికి రాకపోవడంతో దిగులు చెందిన తల్లిదండ్రులు తనకు ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. వారి బంధువులకు కూడా ఫోన్ చేయగా అక్కడికి రాలేదని తెలపడంతో శనివారం కరీంనగర్ హాస్టల్ కు వెళ్లి తల్లిదండ్రులు విచారించగా తమ కూతురు ఎనిమిదో తారీకు రోజున ఇంటికి వెళ్లినట్టుగా హాస్టల్ సిబ్బంది తెలపగా నేరుగా జమ్మికుంట పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయగా శనివారం రోజున యువతి మిస్సింగ్ కేసును నమోదు చేసినట్టుగా జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి తెలిపారు..

## టిపిసిసి అధికార ప్రతినిధి,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ గౌడ్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు...

కబురు న్యూస్, వీణవంక, జనవరి 12.



హుజురాబాద్ నియోజకవర్గం లోని వీణవంక, ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, వంగ రామకృష్ణ లు ఆదివారం టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు.కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తలను,నాయకులను గుర్తించి వివిధ నామినేటెడ్ పదవులు,పార్టీ పదవులలో అవకాశం కల్పించాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తలను గుర్తించి సర్పంచులుగా,ఎంపీటీసీలుగా,జడ్పీటీసీలుగా అవకాశం కల్పించాలని ఇల్లందకుంట మరియు వీణవంక మండలాల్లోని పలు సమస్యల పై వినతి పత్రం అందించడం జరిగింది వెంటనే వారు స్పందించి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మానుకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కి ఫోన్ చేసి సత్వరమే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. కాంగ్రెస్ నాయకులు మహేష్ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీణవంక యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం సురేందర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు కాటిపల్లి అజయ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండేటి మహేష్ మండల అనిల్ రెడ్డి, మడ్డి కిషోర్,ఎల్బాక సదయ్య, అడిగోప్పల వెంకన్న , గుంటిరవీందర్,గూటంసమ్మిరెడ్డి ,వీరారెడ్డి,భోగం చిరంజీవి సాయిరెడ్డి, కుమర్ రెడ్డి,భోగం రాజు, వంగ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు...

- అమ్మ ఫౌండేషన్- మల్లారెడ్డిపల్లి..

కబురు న్యూస్, వీణవంక, జనవరి 12.

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలోని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, స్వీట్లు పంచుకున్నారు.ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్ మాట్లాడుతూ... స్వామి వివేకానందుడు ప్రపంచ సర్వమత సమ్మేళనంలో పాల్గొన్నప్పుడు తనను చులకనగా చూసినారని, తను ప్రసంగాన్ని మై డియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్ అని ప్రారంభించగానే అందరూ మంత్రముగ్ధులై తన ప్రసంగం అయిపోయేంతవరకు ఎవరు కూడా వెళ్లలేదని, తను సమస్త సకల జనులకు ఎన్నో బోధనలు చేశారని, యువతకు మార్గదర్శకులయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక, అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, సభ్యులు గంధం సుమన్, కళాకారుడు వేణు, సంధి చంద్రారెడ్డి, సంధి తిరుపతిరెడ్డి, కాంతాల సంపత్ రెడ్డి, పర్తం సమ్మయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇల్లందకుంట మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

కబురు న్యూస్, ఇల్లందకుంట జనవరి 12

ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్ర నాయకురాలు వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, టపాకాయలు కాల్చి ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ ప్రియాంక గాంధీ కాంగ్రెస్ పార్టీ ప్రతీ గెలుపులో తన నాయకత్వ పటిమతో అనేక విజయాలను అందిస్తుందని అన్నారు. 2004 నుంచి పార్టీలో స్టార్ క్యాంపెయినర్ గా ప్రతీ రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో పర్యటించి కార్యకర్తల చైతన్యానికి స్ఫూర్తిని అందిస్తూ పార్టీలో నూతన ఒరవడిని సృష్టించిన ఘనత ప్రియాంక గాంధీ గారిదని కొనియాడారు. ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రూపంలో ఉన్న ప్రియాంక గాంధీ , ఇందిరమ్మ సేవలను, ఇందిరమ్మ



ఆలోచనలను ద కీలకంగా వ్యవహరిస్తున్నారని, ప్రతీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని చెప్పారు. పార్లమెంటులో సైతం ప్రవేశించిన ప్రియాంక , అన్న చెల్లెల జోడీ ప్రత్యర్థ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పేందుకు ఇద్దరి నాయకత్వం బలంగా ఉందని, దేశానికి నెహ్రూ, గాంధీ, ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ వారసులుగా వారి నాయకత్వంతో పార్టీకి తిరుగు లేదని



నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు అన్నం ప్రవీణ్, జిల్లెల్ల తిరుపతిరెడ్డి, ఎక్కటి సంజీవరెడ్డి, కళ్లెం సత్యనారాయణ రెడ్డి, గూడెపు ఓదెలు, గంగారపు మహేష్, గోడిశాల పరమేష్, గోలి కిరణ్, మారపల్లి వేణు, మూడెత్తుల మల్లేష్, పెద్ది శివ, గుండారపు సాయి, భోగం సాయి, రావుల రాజబాబు, గురుకుల స్వామి, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, రమేష్, మానస, ఎండి లాల్ మహమ్మద్, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరిన నాయకులు



కబురు న్యూస్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 12



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎంపీ ఈటెల రాజేందర్ సమక్షంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ కార్పొరేటర్ (టి.ఆర్.ఎస్) పానుగంటి బాబుకి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్. బాబుతో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. మహిళా అధ్యక్షురాలు దనిశెట్టి మాధవి, బీసీ మహిళా అధ్యక్షురాలు అనెమ్మ, బీసీ సంఘం అధ్యక్షుడు సంగెపు శ్రీనివాస్, గనిశెట్టి విశ్వనాథ్, మంచికంటి శేఖర్, సురేష్ ముదిరాజ్, బబ్లు ముదిరాజ్ తో పాటు పలువురు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, బీజేపీ నాయకులు ఏనుగు సురేందర్ రెడ్డి, కమల్, మహేందర్ యాదవ్, రామునాయక్, శంకర్ పలువురు తదితరులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

# భారతీయ యువతర వీరుడు స్వామి వివేకానంద

– బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..

కబురు న్యూస్, జమ్మికుంట జనవరి 12

భారతీయ యువతర వీరుడు , ఆధునిక భారత జాతీయవాదానికి పితామహుడు , భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటి చెప్పిన మహనీయుడు వివేకానందస్వామి అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కొనియాడారు. బిజెపి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున వివేకానంద స్వామి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 12న స్వామి వివేకానంద పుట్టినరోజు సందర్భంగా భారతీయులు ప్రతి ఏడాది జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. స్వామి వివేకానంద రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడన్నారు. ముఖ్యంగా 1893లో చికాగోలో జరిగిన సర్వమంత



సమ్మేళన సభలో స్వామి వివేకానంద చేసిన అనితరసాధ్యమైన ప్రసంగం గుర్తుకు తెచ్చుకుంటే ఎన్నో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగు చూస్తాయన్నారు. స్వామి వివేకానంద ప్రసంగం పాశ్చాత్య ప్రపంచానికి హిందూ తత్వశాస్త్రాన్ని పరిచయం చేసిందన్నారు. తన పుస్తకాలలో ప్రాపంచిక సుఖాలు,అనుబంధాల నుండి మోక్షాన్ని పొందటానికి నాలుగు మార్గాలను వివరించారని, అవేరాజయోగం, కర్మయోగం, జ్ఞానయోగం, భక్తియోగమన్నారు. వివేకానందుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువతరం ముందు కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగంగాడి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మాజీ అధ్యక్షులు జీడిమల్లేష్, మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు ,జిల్లా కౌన్సిల్ మెంబర్ దొంతుల రాజ్ కుమార్, పల్లపు రవి,కంకణాల రామారెడ్డి, రాజేష్ ఠాకూర్, కైలాష్ కోటి గణేష్,ఇటుకల స్వరూప, మోతే స్వామి, గండికోట సమ్మన్న,గిరవేణి విజేందర్, మోడ%శీ% రాజు, రాకేష్ ఠాగూర్, బల్సుకురి రాజేష్, కొమ్ము అశోక్, కొండ్లె నగేష్, గర్రెపల్లి నిరూప రాణి, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, పొనగంటి రవి, ఉడుగుల మహేందర్, శనిగరపు రవి, శ్రీవర్తి ప్రవీణ్, దేవులపల్లి నవీన్, పసునూటి శివ, గట్టు రాకేష్, శ్రీవర్తి అఖిల్, యంసాని సమ్మయ్య,కొండపర్తి ప్రవీణ్, అప్పల రవీందర్, గుర్రపు పరుశురామ్ జోర్కా శ్రీనివాస్,పుల్లూరీ ప్రశాంత్, సిరియాల విజయ్,వెల్ది ఉదయ్,మోతే అర్జున్, పెంటూ,అరవింద్, మురికి మహేష్, ఆకుల పోశయ్య, సిరియాల విజయ్ కుమార్,బొజ్జ శరత్, మీరు పూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పలపల్లిలో మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం..



– బిఆర్ఎస్ యువనేత.. నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి..

కబురు న్యూస్, వీణవంక, జనవరి 12.

వీణవంక మండలంఇప్పలపల్లి గ్రామంలో ఆదివారం నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్స్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం, మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారుగా 200 మంది గ్రామస్తులకు బీపీ, షుగర్, ఈసీజీ టెస్టులను నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి,గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు శ్రీకాంత్, నవీన్, అరుణ్, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువ రైతులకు అవార్డు పురస్కారం

– ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కోదండరాం చేతుల మీదుగా అవార్డు పురస్కారం అందుకున్న
– జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత, జిల్లా యువజన సంఘాల ఉపాధ్యక్షుడు ఆది రామకృష్ణ

కబురు న్యూస్, దినపత్రిక సంగారెడ్డి జిల్లా

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ పట్టణంలో జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని స్వామి వివేకానంద జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో వివిధ జిల్లాల నుంచి యువ రైతులకు ప్రోత్సహిస్తూ సమాజానికి పరిచయం చేయడం కోసం నేటి యువరైతులను ప్రజలందరూ ఆశీర్వదించే విధంగా వారికి గొప్ప గుర్తింపు తీసుకోవడం కోసం సేవ్ గ్లోబల్ ఫార్మేట్స్ ఫౌండేషన్ ద్వారా ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన గౌరవ పురస్కార సమావేశంలో




ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ కోదండరాం చేతుల మీదుగాఅవార్డులు సన్మాన కార్యక్రమాలు చేయడం జరిగింది ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామానికి చెందిన ఆది రామకృష్ణ కి సన్మానించి అవార్డు ఇవ్వడంతో ఉత్తమ యువరైతు సామాజిక ఉద్యమ నాయకుడు జాతీయ సేవ రత్న అవార్డు గ్రహీత సంగారెడ్డి జిల్లా యువజన సంఘాల సమితి ఉపాధ్యక్షులు ఆది రామకృష్ణ సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రతిష్టాత్మకమైనటువంటి అవార్డు పురస్కారాన్ని నాకు అందించినందుకు గాను సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ నేటి యువతరం నూతన పద్ధతులతో లాభసాటి వ్యవసాయం చేయాలని వినూత్న పద్ధతులతో మార్కెటింగ్ పద్ధతిని ఉపయోగించి లాభాలు వచ్చే విధంగా రైతు కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోదండరాం సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్ రాయుడు కార్యదర్శి శ్రవణ్ సభ్యులు నాయకులు రాజేష్ వివిధ జిల్లాల నుంచి యువ రైతులు పాల్గొన్నారు.

# చల్లూరు లో పిచ్చికుక్క దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు...

కబురు న్యూస్, వీణవంక, జనవరి 12.



వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన యాసర్ల ఓదెలు (57) వ్యక్తిపై పిచ్చికుక్క దాడి తో తీవ్ర గాయాలు కాగా, అత్యవసర వైద్య నిమిత్తం,108 ద్వారా సమాచారం ఇవ్వగా, ప్రథమ చికిత్స అందించి, హుటాహుటిన 108 లో హుజురాబాద్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.

# పంచాయితీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలికనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలి

– సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ డిమాండ్ చేశారు

కబురు న్యూస్, జమ్మికుంట జనవరి 12

ఆదివారం రోజున పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో పెరుగు అశోక అధ్యక్షతన గ్రామపంచాయతీ యూనియన్ మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ పండుగ పూట కూడా గ్రామపంచాయతీలో వేతనాలు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని, మండల అధికారులకు కార్మికులతో పనులు చేయించుకునే దానిమీద ఉన్న శ్రద్ధ వేతనాలు చెల్లించడంలో మాత్రం నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని అన్నారు, ఒకపక్క పంచాయతి రాజ్ శాఖలో, వందల కోట్ల నిధులు



ములుగుతున్నప్పటికీ, కొన్ని గ్రామపంచాయతీలో మాత్రం రెండు నెలల నుండి ఆరు నెలల వరకు జీతాలు పెండింగ్ పెడుతున్నారని, సంక్రాంతి పండుగ పూట కూడా పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వాన్ని విమర్శించారు,ప్రభుత్వం జనవరి ఒకటో తేదీనే పంచాయతీ కార్మికులకు నేరుగా జీతాలు అకౌంట్లో పడతాయని చెప్పి, ఆచరణలో మాత్రం అమలు కావడంలేదని, పంచాయతీ కార్మికులకు పర్మనెంట్ చేసేంతవరకు, కనీస వేతన 26,000 ఇచ్చే అంతవరకు, మల్టీ పర్పస్ జీవోను రద్దుచేసి కేటగిర్ల వారిగా పనులు చేపించేంతవరకు,, ప్రమాదవశాస్తు మరణించిన కార్మికుల కుటుంబాన్ని పది లక్షలు అందించాలని, తదితర డిమాండ్లు పరిష్కారం చేసేంతవరకు, దశలవారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మ్యాకమల్ల రాము, కుమార్, సారయ్య, కే ఆదిరెడ్డి, సంపత్, భద్రయ్య, రమేష్, రవి, సతీష్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# 9జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే...

కబురు న్యూస్, వీణవంక, జనవరి 12.



వీణవంక మండల కేంద్రంలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, వీణవంక మాజీ సర్పంచ్ నీల కుమార స్వామి, వీణవంక టౌన్ బి ఆర్ ఎస్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ తదితరులు పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను ఎమ్మెల్యే అభినందించి, క్రీడలు ఆరోగ్యాన్నిపెంపొందించడంలో కీలకపాత్ర వహిస్తాయని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొనాలని యువతకు పిలుపునిచ్చారు.

# దర్శకులకు రష్మిక సారీ.. ఎందుకంటే..?



కబురు సినిమా జనవరి 12:
జిమ్‌లో వర్కౌట్లు చేస్తూ నటి రష్మిక గాయపడిన విషయం తెలిసిందే. తన గాయం గురించి తెలియజేస్తూ.. కాలికి కట్టు కట్టుకుని ఉన్న ఫొటోని తాజాగా ఆమె ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. గాయం మానడానికి ఎంత సమయం పడుతుందో తెలియదన్నారు."నూతన సంవత్సర శుభాకాంక్షలు! నేను ఎంతో పవిత్రంగా భావించే జిమ్‌లో గాయపడ్డాను. పూర్తిగా ఎప్పుడు కోలుకుంటానో ఆ భగవంతుడికే తెలియాలి. త్వరగా కోలుకుని 'సికందర్', 'థామ', 'కుబేర' సెట్స్‌లో పాల్గొనాలని ఆశిస్తున్నా. ఈ ఆలస్యానికి క్షమించాలని ఆయా చిత్రాల దర్శకులను కోరుతున్నా. నా కాలు ఏమాత్రం సెట్ అయినా వెంటనే షూట్‌లో భాగం అవుతా" అని ఆమె రాసుకొచ్చారు.'పుష్ప 2'తో మరో విజయాన్ని ఖాతాలో వేసుకున్న రష్మిక వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం 'సికందర్' లో నటిస్తున్నారు. గాయంతో షూటింగ్‌కు కొన్ని రోజులు బ్రేక్ ఇచ్చారు. సల్మాన్ ఖాన్ హీరోగా దర్శకుడు ఏఆర్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ యాక్షన్ మూవీ ఈద్‌కు విడుదల కానుంది. మరో బాలీవుడ్ చిత్రం 'థామా'లోనూ ఆమె నటిస్తున్నారు.మరోవైపు, ఆమె హీరోయిన్‌గా నటించిన 'ఛావా'ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. విక్కీ కౌశల్ హీరోగా లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కించిన హిస్టారికల్ యాక్షన్ ఫిల్మ్ ఇది. తెలుగులో 'కుబేర', 'ది గర్ల్‌ఫ్రెండ్' , 'రెయిన్ బో' చిత్రాలతో అలరించనున్నారు.



## సూర్య ద్విపాత్రాభినయం?

కబురు సినిమా జనవరి 12:
కథానాయకుడు సూర్య ప్రస్తుతం ఆర్.జె.బాలాజీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న ఈ యాక్షన్ థ్రిల్లర్ ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. దీని తర్వాత సూర్య – వెట్రిమారన్ కలయికలో 'వాడివాసల్' పట్టాలెక్కనుంది. ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన ఈ సినిమాకి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. సూర్య ఇందులో తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేయనున్నట్లు సమాచారం. తమిళ సంప్రదాయ క్రీడ జల్లికట్టు నేపథ్యంలో సాగే ఆసక్తికర కథాంశంతో ఇది రూపొందనుంది. చిత్రీకరణకు దాదాపు 15నెలల సమయం పట్టే అవకాశముంది. ఈ వేసవిలోనే చిత్రీకరణ మొదలు కానుంది. దీనికోసం సూర్య జల్లికట్టు క్రీడలో కఠిన శిక్షణ తీసుకోనున్నారు. దీన్ని వీ క్రియేషన్స్ పతాకంపై కలైపులి ఎస్ థాను నిర్మించనున్నారు.

# ఆరోగ్యంపై వార్తలు.. తొలిసారి స్పందించిన విశాల్



కబురు సినిమా జనవరి 12:
నటుడు విశాల్ ఆరోగ్యంపై ఇటీవల సోషల్‌మీడియాలో ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. వీటిపై తాజాగా ఆయన స్పందించారు. శనివారం సాయంత్రం 'మద గజ రాజ' ప్రీమియర్‌కు హాజరై.. తాను ఆరోగ్యంగానే ఉన్నానని తెలిపారు."మా నాన్న అంటే నాకెంతో ఇష్టం. ఆయన వల్లే నేనెంతో ధైర్యంగా ఉన్నా. జీవితంలో ఎలాంటి కష్టాలు వచ్చినా తట్టుకుని నిలబడుతున్నా. ఈ విషయాన్ని ఇప్పుడు ఎందుకు చెబుతున్నానంటే.. మూడు లేదా ఆరు నెలలకొకసారి సినిమాల నుంచి విశ్రాంతి తీసుకుని వెళ్లిపోతున్నానని కొంతమంది అంటున్నారు. ప్రస్తుతం నాకు ఎలాంటి సమస్యల్లేవు. అంతా బాగానే ఉంది. ఇప్పుడు నా చేతులు వణకడం లేదు. మైక్ కూడా కరెక్ట్‌గా పట్టుకోగలుగుతున్నా. ఇటీవల మీరు చూపించిన ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు. నా తుది శ్వాస వరకూ మీ అభిమానాన్ని మర్చిపోను. గెట్ వెల్ సూన్, కమ్ బ్యాక్ అంటూ మీరు పెట్టిన సందేశాలు కోలుకునేలా చేశాయి" అని విశాల్ తెలిపారు. ఇటీవల జరిగిన ఈవెంట్‌తో పోలిస్తే ఇందులో ఆయన ఆరోగ్యంగా, ఫిట్‌గా కనిపించారు.విశాల్ హీరోగా సుందర్.సి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మదగజరాజ' . ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా గత వారం చెన్నైలో చిత్రబృందం ప్రత్యేక ఈవెంట్ నిర్వహించింది. ఇందులో విశాల్ పాల్గొన్నారు. సినిమా గురించి మాట్లాడుతున్న సమయంలో ఆయన చేతులు వణికాయి. పూర్తి నీరసంగా కనిపించారు. దీంతో ఈవెంట్‌లో పాల్గొన్న వారు కంగారు పడ్డారు. దీనిపై యాంకర్ మాట్లాడుతూ.. విశాల్ తీవ్ర జ్వరంతో బాధపడుతున్నారని చెప్పింది. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. విశాల్‌కు ఏమైంది? అంటూ స్థానిక, ఆంగ్ల పత్రికల్లోనూ వార్తలు వచ్చాయి. దీనిపై అభిమానులు ఆందోళన వ్యక్తం చేశారు. గెట్ వెల్ సూన్ అంటూ పలువురు పోస్టులు పెట్టారు. ఈ క్రమంలోనే ఆయన టీమ్ వైద్యుల రిపోర్ట్‌ను విడుదల చేసింది. ఆయన వైరల్ ఫీవర్‌తో ఇబ్బందిపడుతున్నట్లు టీమ్ వెల్లడించింది.సుందర్.సి దర్శకత్వం వహించిన ఈ సినిమా దాదాపు 12 ఏళ్ల క్రితమే పూర్తైనప్పటికీ కొన్ని కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలైంది. అంజలి, వరలక్ష్మి శరత్‌కుమార్ కథానాయికలుగా నటించారు

## ఫోన్లు మార్చుకోవడం ఆరోగ్యానికి హానికరం

కబురు సినిమా జనవరి 12:
ఓ ఇద్దరు ప్రేమికులు.. పెళ్లి చేసుకోవాలనే కలను నెరవేర్చుకోవడానికి పెద్దలు పెట్టిన కండీషన్‌తో ఫోన్లు మార్చుకుంటారు. మరి ఆ తర్వాత ఆ ప్రేమికుల జీవితాలు ఎలా తారుమారయ్యాయి? వారి మధ్య ఉన్న అనుబంధం పెళ్లి వరకూ వెళ్లిందా? అనేది తెలుసుకోవాలంటే 'లవ్‌యాపా' సినిమా చూడాల్సిందే. బాలీవుడ్ యువకథానాయిక ఖుషీ కపూర్, జునైద్ ఖాన్ జంటగా నటిస్తున్న చిత్రమిది. అద్వైత్ చందన్ తెరకెక్కిస్తున్నారు. విజయవంతమైన 'లవ్‌టుడే'కు రీమేక్‌గా దీన్ని రూపొందిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. ఇందులో ఖుషి, జునైద్‌ల మధ్య ప్రేమ ప్రయాణం నవ్వులు పూయిస్తోంది. "ఫోన్లు మార్చుకోవడం ఆరోగ్యానికి హానికరం...దీన్ని మీ ఇంట్లో ఎప్పుడూ ప్రయత్నించకండి" లాంటి సరదా సంభాషణలతో ఆద్యంతం ఆసక్తిగా సాగుతోందీ ట్రైలర్. ఈ రొమాంటిక్ డ్రామా వచ్చే నెల 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.



## 'హను–మాన్'కు ఏడాది.. ప్రశాంత్ వర్మ టాటూ



కబురు సినిమా జనవరి 12:
తేజ సజ్జా ప్రధాన పాత్రలో ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'హను–మాన్' . గట్టి పోటీ మధ్య గతేడాది సంక్రాంతి కానుకగా విడుదలైన ఈచిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. నేటితో ఇది విడుదలై ఏడాదైన సందర్భంగా ప్రశాంత్ వర్మ తాజాగా ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ పెట్టారు. ఈ సినిమా తనకు విజయాన్ని మాత్రమే కాకుండా నమ్మకాన్ని కూడా ఇచ్చిందని అన్నారు. హనుమంతుడి గదను తన చేతిపై పచ్చబొట్టు వేయించుకున్నట్లు తెలిపారు."హను–మాన్'పై మీరు చూపించిన అశేష ప్రేమాభిమానానికి ఎంతో సంతోషంగా ఉన్నా. మన ఇతిహాస కథకు సూపర్‌హీరో హంగులు జోడించి మా విజన్‌ను మీ ముందుకు తీసుకువచ్చి నేటితో ఏడాది అవుతోంది. ఆ చిత్రానికి మీరు అందించిన సపోర్ట్ నాకెంతో విలువైనది. ఈ మేజిక్‌ను క్రియేట్ చేయడంలో భాగమైన నటీనటులు, నిర్మాతలకు నా ధన్యవాదాలు. విజయాన్ని మించి అభిరుచి, ఆశీస్సులు ఉంటే తప్పకుండా అద్భుతాలు సృష్టించవచ్చు అనే ఒక గట్టి నమ్మకాన్ని ఈ సినిమా నాకు అందించింది. మీరు నాపై ఉంచిన నమ్మకానికి, నాకు ఎంతగానో మద్దతు ఇస్తున్నందుకు ధన్యవాదాలు" అని ప్రశాంత్ వర్మ పేర్కొన్నారు.'హను–మాన్'కు కొనసాగింపుగా రానుందే 'జై హనుమాన్'. కన్నడ నటుడు రిషభ్ శెట్టి ఇందులో హనుమాన్ పాత్రలో కనిపించనున్నారు. దీనికి సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను ఇప్పటికే ఆయన అభిమానులతో పంచుకున్నారు. శ్రీరాముడికి హనుమంతుడు ఇచ్చిన మాటేంటన్నది ఈ సీక్వెల్‌లో కీలకాంశం. 'హనుమాన్'లో హనుమంతుగా కనిపించిన తేజ కొత్త సినిమాలోనూ అదే పాత్ర పోషించనున్నారు. ఈ రెండు చిత్రాలు ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగమే.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com